www.pengundailynews.com

# పెన్ గన్

తెలుగు దిన పత్రిక




Published from : Hyderabad | హైదరాబాద్ | సంపుటి :10 | సంచిక :163 | సోమవారం 13 జనవరి 2025 | పేజీలు :04 | వేల : 5.00

# రైతుల ఖాతాల్లో నేరుగా భరోసా

**- మార్గదర్శకాలు జారీ చేసిన ప్రభుత్వం - సాగుకు యోగ్యమైన భూములకే సాయం**

**- ఆర్ఎఫ్ఆర్ పట్టాదారులకూ వర్తింపు - తెలుగులో ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం**



హైదరాబాద్, జనవరి 13 ( పెన్ గన్ న్యూస్ ) : రాష్ట్ర ప్రభుత్వం రైతులకు శుభవార్త చెప్పింది. రైతు భరోసా మార్గదర్శకాలను విడుదల చేసింది. ఈ నెల 26 నుంచి ఎకరాకు రూ.12 వేల పెట్టుబడి సాయం పంపిణీ చేయ నున్నట్టు ప్రకటించింది. భూ భారతిలో నమోదైన వ్యవసాయ యోగ్యమైన భూములకే ఈ సాయం దక్క నున్నట్టు స్పష్టంచేసింది. తద్వారా వ్యవసాయ ఉత్పాద కత పెంచడం, ఆర్థిక స్థిరత్వాన్ని కల్పించడంతోపాటు ఆధు నిక పద్ధతులు ఆచరించేందుకు అవసరమైన వనరులను సేకరించడానికి వీలు కల్పించవచ్చని వెల్లడించింది. భూవి స్తీర్ణం ఆధారంగా పట్టాదారులకు సాయం అందించ నున్నది. ఆరోఎస్ఆర్ పట్టాదారులకు కూడా రైతు భరో సా సాయం అందజేయనున్నది. సాగుకు యోగ్యంకాని భూములను రైతు భరోసా నుంచి తొలగించనున్నట్టు ప్రభుత్వం స్పష్టంచేసింది. ఆర్బీఐ నిర్వహించే డీబీటీ పద్ధతిలో రైతుభరోసా సాయం రైతుల ఖాతాలో జమ చేయనున్నట్టు వెల్లడించింది. ఫిర్యాదుల పరిష్కార బాధ్యతను కలెక్టర్లకు అప్పగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. కాగా రైతు భరోసా ఉత్తర్వులను ప్రభుత్వం తెలు గులో విడుదల చేసింది.



# ఇందిరమ్మ ఇల్లు

**- 5 లక్షల నిధులు.. నెల రోజుల్లోనే మాడల్ హౌజ్ పూర్తి**

**- కూసుమంచి ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో నిర్మాణం**

**- నేడు మంత్రి పొంగులేటి చేతుల మీదుగా ప్రారంభోత్సవం**

ఖమ్మం,జనవరి 13 ( పెన్ గన్ న్యూస్ ) : పేదోడి సొంతింటి కల నెరవేర్చేందుకు రాష్ట్రప్రభుత్వం ఇందిరమ్మ ఇ పథకా నికి శ్రీకారం చుట్టింది. రూ.5 లక్షల వ్యయంతో ఒక బెడ్ రూం, హాల్, కిచెన్, అటాచ్డ్ బాత్రూం ఉండేలా ఇల్లు నిర్మించి - తరువాయి 2 లో..

**వారం వర్జ్యం:**

**పౌర్ణిమ, భోగి పండుగ**

సోమవారం, సూర్యోదయం: 6.49, సూర్యాస్తమయం: 6,00, శ్రీ క్రోధి నామ సంవత్సరం, దక్షిణాయనం, హేమంత ఋతువు, పుష్యమాసం, శుక్లపక్షం, పూర్ణిమ: రా.3.43, భోగి పండుగ, ఆర్ద్ర: ఉ.10.49, వర్జ్యం: రా.10.44ల 12.19కు, రాహుకాలం: ఉ.7.30ల 9.00కు, యమగండ కాలం: ఉ.10.30ల 12.00కు, దుర్ముహూర్తం: ప.12.47ల 1.32కు, పునః ప.3.01 3.46కు.



ఎవరేం అనుకున్నా డోంట్ కేర్

సైన్మాలో..

**చలికాలం**

| | కనిష్ఠం' | గరిష్ఠం |
|---|---|---|
| కొత్తగూడెం | 13.3 | 31.0 |
| ఆసిఫాబాద్ | 13.7 | 29.8 |
| ములుగుజి | 14.0 | 29.0 |
| రంగారెడ్డి | 14.1 | 27.8 |
| భూపాలపల్లి | 14.1 | 29.0 |
| ఖమ్మం | 14.3 | 31.8 |
| వరంగల్ | 14.3 | 29.0 |
| మహబూబాబాద్ | 15.8 | 29.0 |
| నల్లగొండ | 14.4 | 28.0 |
| భువనగిరిజి | 14.5 | 28.0 |

**కోడిగుడ్ల ధరలు**

**హెూల్ సెక్ / రిటైల్ 5.50**



హైదరాబాద్ 490-00

వరంగల్ 492-00

డజను గుడ్లు రూ.72-00

**బులియన్ ధరలు**



హైదరాబాద్

(24క్యారెట్లు) 79,640

(22క్యారెట్లు) 73,000

**వెండి** (కేజీ)



హైదరాబాద్

1,01,000

**కొంటె కోణం**







## “భేషజాలకు పోము

# ఎవరి సలహాలనైనా స్వీకరిస్తాం

**రాజకీయాల్లో సిద్ధాంతపరమైన భావజాలం లేకపోవడం వల్లనే పార్టీ ఫిరాయింపులకు పాల్పడుతున్నారు. ఏదో ఒక పదవి కోసం పార్టీలు మారుతున్నారు. విద్యార్థి దశలో సిద్ధాంతపరమైన రాజకీయాలు చేస్తే పార్టీకి, నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడి ఉంటారు. సిద్ధాంతపరమైన విద్యార్థి రాజకీయాలను రాష్ట్రంలో పునరుద్ధరించాల్సిన అవసరం ఉంది. విద్యార్థి రాజకీయాలను ప్రోత్సహించాలి, లేదంటే చైతన్యం కోల్పోయి, రాష్ట్ర అభివృద్ధిలో వెనుకబడిపోయే పరిస్థితి ఉత్పన్నమవుతుంది.**

- ☐ రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలిపేందుకు విపక్షనేతల అనుభవాన్ని ఉపయోగించుకుంటాం
- ☐ తెలంగాణ ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా ఎదగడానికి నిరంతరం కృషి
- ☐ మాజీ గవర్నర్ విద్యాసాగర్రావు ఆత్మకథ 'ఉనిక' పుస్తకావిష్కరణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్, జనవరి 13 ( పెన్ గన్ న్యూస్ ) : తెలంగాణ అభివృద్ధి కోసం పార్టీలకు అతీతంగా అందరూ కలిసికట్టుగా నడవాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి రావలసిన, కావలసిన నిధులను తెచ్చుకోవడంలో అందరూ సహకరించాలని కోరారు. హైదరాబాద్లో ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో మహారాష్ట్ర మాజీ గవర్నర్ చెన్నమనేని విద్యాసాగర్ రావు (సాగర్ జీ) ఆత్మకథ 'ఉనిక' పుస్తకాన్ని ముఖ్యమంత్రి గారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, హైదరాబాద్ను విశ్వ నగరంగా తీర్చిదిద్దాలంటే మెట్రో రైలు, రీజినల్ రింగ్ రోడ్డు, రీజినల్ రింగ్ రైల్ వంటి ప్రాజెక్టులు అవసరమని అన్నారు. హైదరాబాద్ మెట్రో దేశంలోనే రెండో స్థానంలో ఉండగా, గడిచిన పదేళ్లలో ఎలాంటి ప్రగతి లేని కారణంగా 9 వ స్థానానికి పడిపోయిందని, కేంద్ర మంత్రిమండలి రాబోయే సమావేశంలో మెట్రో విస్తరణకు ఆమోదముద్ర పడేలా నాయకులు చొరవ చూపాలని కోరారు. తెలంగాణ అభివృద్ధిని ఇప్పుడు విస్మరిస్తే మరెప్పుడూ ముందుకుపోలేమని అన్నారు. దేశాన్ని 5 ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థగా తయారు చేయడంలో తెలంగాణ వంతు సహకరించడానికి సిద్ధంగా ఉన్నామని ప్రధానమంత్రి కి చెప్పానని, ఆ సాధన దిశగా తెలంగాణలో అభివృద్ధి పనులకు కేంద్రం సహకరించాల్సిన అవసరం ఉందని చెప్పారు. తెలంగాణకు పోర్టు లేని కారణంగా డ్రైపోర్టుకు అనుమతి ఇవ్వాలని, అలాగే సమీపంలోని బందరు రేవుకు కనెక్టివిటీ ఉండాలన్న విషయాన్ని కూడా ప్రధాని దృష్టికి తెచ్చామన్నారు. కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీని అంశాన్ని కూడా ప్రధాని సహకారం కోరామని, ఇలాంటి విషయాల్లో తెలంగాణకు చెందిన కేంద్ర మంత్రులు, ఎంపీలు సహకరించాలని కోరారు. తెలంగాణలో 60 శాతం ఆదాయం హైదరాబాద్ నగరం నుంచే వస్తోందని, హైదరాబాద్ దేశంలోని ఏ ఇతర నగరాలతో కాకుండా న్యూయార్క్, టోక్యో వంటి నగరాలతో పోటీ పడుదామని చెప్పారు. తమిళనాడులో రాజకీయంగా ఎన్ని వైరుధ్యాలు ఉన్నప్పటికీ రాష్ట్రానికి సంబంధించిన అంశాల్లో సమిష్టిగా పనిచేస్తారని ఉదహరిస్తూ తెలంగాణ అభివృద్ధికి అన్ని రాజకీయ - తరువాయి 2 లో..

# ఇందిరమ్మ ఇల్లు

భాగంగా సర్కార్ ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గ పరిధి కూసుమంచి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో నెల రోజుల్లోనే రూ.5 లక్షలతో మాడల్ హౌజ్ నిర్మాణం పూర్తి చేసింది. నిధుల్లో రూ.1.80 లక్షలు సుతారీ, కూలీ ఖర్చులు,సిమెంట్,టైల్స్ తదితర సామగ్రికి వెచ్చించింది. భోగి పండుగ సందర్భంగా సోమవారం రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాడల్ హౌజ్ను ప్రారంభించనున్నారు. తన సొంత నియోజకవర్గంలో తొలి మాడల్ హౌజ్ అందుబాటులో తెచ్చేందుకు మంత్రి ప్రత్యేక చొరవతీసుకున్నారు. మాడల్ హౌజ్నుచూసేందుకు స్థానికులు ఆసక్తి కనబరుస్తున్నారు.

## నేనేం మాట్లాడినా సెన్సేషనే అవుతోంది

### - ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్



హైదరాబాద్, జనవరి 13 ( పెన్ గన్ న్యూస్ ) : ఫార్ములా ఈ కార్ రేస్ తో హైదరాబాద్ ఇమేజ్ పెరిగిందనే వ్యాఖ్యలకు తాను కట్టుబడి ఉన్నట్లు ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. అదేసమయంలో ఈ రేస్ లో అవినీతి జరగలేదని తాను చెప్పడంలేదని, మాజీ మంత్రి కేటీఆర్ కు తానేమీ క్లీన్ చిట్ ఇవ్వలేదనే విషయం గుర్తించాలని చెప్పారు. తాను ఏం మాట్లాడినా సంచలనమే అవుతోందని అన్నారు. హైడ్రాతో కాంగ్రెస్ ప్రభుత్వానికి డ్యామేజ్ జరిగిందనేది వాస్తవమని వివరించారు. హైడ్రా విషయంలో పునరాలోచన చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నానని, ఈ విషయంలో తన అభిప్రాయం మారదని చెప్పారు. తాను ఓ ఫైటర్ అని, ఉప ఎన్నికకు భయపడనని తేల్చిచెప్పారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... మూసీ వ్యవహారంపై కంటి తుడుపు చర్యలాగా బీజేపీ నేతలు ఒక్కరోజు నిద్ర చేశారని, అక్కడికి వెళ్లే ముందే ఏసీలు పెట్టించుకున్నారని విమర్శించారు. స్థానికులు చేసిన జొన్న రొట్టెలు కాకుండా కిషన్ రెడ్డి బయటి నుంచి ఇడ్లీలు తెప్పించుకుని తిన్నారని ఆరోపించారు. ఓ ఇంటర్వ్యూలో హైడ్రాపై తాను చేసిన వ్యాఖ్యలను వక్రీకరించి మీడియాలో కొంతమంది తప్పుడు ప్రచారం చేస్తున్నారని దానం నాగేందర్ మండిపడ్డారు. ఫార్ములా కార్ రేస్ నిర్వహించేందుకు అప్పట్లో మంత్రిగా ఉన్న కేటీఆర్ తనను కూడా సలహా అడిగారని దానం నాగేందర్ చెప్పారు. ఈ కార్ రేస్ వల్ల హైదరాబాద్ ఇమేజ్ పెరుగుతుందని తన అభిప్రాయం చెప్పానని తెలిపారు. ప్రస్తుతం ఈ వ్యవహారానికి సంబంధించి కోర్టులో కేసు నడుస్తున్నందున ఎక్కువగా మాట్లాడబోనని వివరించారు. రాష్ట్రం లోటు బడ్జెట్‌లో ఉన్నప్పటికీ ఎన్నికల హామీలను ప్రభుత్వం అమలు చేస్తోందని, రైతు రుణ భరోసా అమలు చేసిన రోజు సంబరాలు జరపాల్సిందని దానం అభిప్రాయపడ్డారు.

## అమ్ ఆద్మీ పార్టీ లక్ష్యంగా తీవ్ర వ్యాఖ్యలు చేసిన అమిత్ షా



ఢిల్లీ, జనవరి 13 ( పెన్ గన్ న్యూస్ ) : దేశ రాజధాని ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికలు దగ్గర పడుతున్న వేళ అధికార ఆప్, ప్రతిపక్ష బీజేపీ నేతల మధ్య ప్రచార పర్వంలో మాటల యుద్ధం కొనసాగుతోంది. ఆప్ సర్కార్‌పై కేంద్ర హోంమంత్రి అమిత్ షా తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. జేఎల్ఎన్ స్టేడియంలో శనివారం జరిగిన జుగ్గి బస్తీ ప్రధాన్ సమ్మేళన్ కార్యక్రమంలో అమిత్ షా పాల్గొని ప్రసంగించారు. కేజ్రీవాల్ లక్ష్యంగా అమిత్ షా విమర్శలు చేశారు. ఢిల్లీకి వచ్చే నెలలో ఆప్ పీడ విరగడ అవుతుందని జోస్యం చెప్పారు. కేజ్రీవాల్ ఢిల్లీకే కాదు.. ఆయన పార్టీకి కూడా విపత్తేనని విమర్శించారు. చెడు రాజకీయ నేతకు ఉండాల్సిన లక్షణాలు అన్నీ కేజ్రీవాల్‌లో ఉన్నాయని దుయ్యబట్టారు. దేశంలోనే నెంబర్ వన్ అవినీతి నేత కేజ్రీవాల్ అని విరుచుకుపడ్డారు. ప్రధాని మోదీ కూడా ఇటీవల నిర్వహించిన సభల్లో కేజ్రీవాల్ లక్ష్యంగా విమర్శలు చేశారు. ఇతర బీజేపీ నేతలు సైతం కేజ్రీవాల్ లక్ష్యంగానే విమర్శల దాడి కొనసాగిస్తున్నారు. కేజ్రీవాల్ ధనవంతుడు అంటూ ఆయనకు సంబంధించిన పోస్టర్లు వేసి ప్రచారం చేస్తున్నారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్, బీజేపీ, కాంగ్రెస్ బరిలో ఉన్నప్పటికీ ప్రధాన పోటీ ఆప్, బీజేపీ మధ్యనే నెలకొని ఉంది. దీంతో ఈ రెండు పార్టీల మధ్య మాటల యుద్ధం తారా స్థాయిలో నడుస్తోంది. కాగా, ఢిల్లీలో ఫిబ్రవరి 5 న ఎన్నికల పోలింగ్ జరగనుంది. ఫిబ్రవరి 8 న ఎన్నికల ఫలితాలు విడుదల కానున్నాయి.

# “భేషజాలకు పోము ఎవరి సలహాలనైనా స్వీకరిస్తాం




ముఖ్యమంత్రి కోరారు. తెలంగాణ ఉద్యమంలో ఉస్మానియా, కాకతీయ యూనివర్సిటీ విద్యార్థులు ముందుండి పోరాటాలు చేశారని గుర్తుచేస్తూ ప్రత్యేక రాష్ట్రంలో ఉన్నామంటే విద్యార్థులు రాజకీయాల్లో అత్యంత క్రియాశీలకంగా వ్యవహరించడమేనని అన్నారు.విద్యార్థి దశలో సిద్ధాంతపరమైన రాజకీయాలు చేస్తే పార్టీకి కట్టుబడి ఉంటారని, అలాంటి రాజకీయాలను పునరుద్ధరించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. రాజకీయాల్లో రాణించాలని భావించే వారు ఉనిక పుస్తకాన్ని చదవాలని అన్నారు. చట్టసభల్లో ప్రభుత్వ వైఫల్యాలను ప్రతిపక్షం ఎత్తి చూపించాలని, కాలక్రమేణా ప్రజాస్వామ్య స్ఫూర్తిని కోల్పోతున్నామని, ప్రజాస్వామిక స్ఫూర్తిని ప్రదర్శించాలన్న ఉద్దేశంతోనే గత 13 నెలల్లో జరిగిన అసెంబ్లీ తీరుతెన్నులే ఉదహారణగా చెప్పారు. ఉత్తర తెలంగాణ ప్రాంతం సస్యశ్యామలం కావాలంటే గోదావరి జలాలు తీసుకురావాలని సాగర్ జీ పాదయాత్ర చేశారని, అలాగే గోదావరి జలాల వినియోగం కోసం వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రాణహిత, చేవెళ్ల ప్రాజెక్టును తీసుకొచ్చారని అన్నారు. గోదావరి జలాల వినియోగంపై సాగర్ జీ సలహాలు, సూచనలు ఎంతో అవసరమని, మహారాష్ట్రలో మునుగుతున్న భూములకు సంబంధించిన ఆ రాష్ట్ర ముఖ్యమంత్రితో మాట్లాడమని గతంలో నేను సాగర్ జీని కోరిన విషయాన్ని ముఖ్యమంత్రి గారు ప్రస్తావించారు.తనకు భేషజాలు లేవని, తెలంగాణ కోసం ఎవరినైనా కలుస్తా, అందరి సహకారం తీసుకుంటానని అన్నారు. సాగర్ జీ గవర్నర్‌గా మహారాష్ట్ర, తమిళనాడు రెండు రాష్ట్రాల్లో సమర్థవంతంగా పనిచేసి తెలంగాణ గౌరవాన్ని నిలబెట్టారు. విద్యార్థుల్లో నైపుణ్యం పెంచడం కోసం రాష్ట్రంలో 75 ఐటీఐలను ఏటీసీలుగా మార్చడం, ఆనంద్ మహీంద్రా నేతృత్వంలో యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు, దాని ఆవశ్యకత, క్రీడల అభివృద్ధికి స్పోర్ట్స్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ అకాడమీ వంటి పలు కీలక అంశాలను వేదిక నుంచి ముఖ్యమంత్రి వివరించారు. ఈ పుస్తకావిష్కరణ కార్యక్రమంలో హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ గారు, ఒడిసా గవర్నర్ కే. హరిబాబు, కేంద్ర మంత్రి బండి సంజయ్, రాష్ట్ర మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు , పొన్నం ప్రభాకర్ , ఎంపీ కే. లక్ష్మణ్ , మాజీ ఎంపీలు టీ. సుబ్బిరామిరెడ్డి , బి.వినోద్ కుమార్ ఇతర సీనియర్ నాయకులు, పాత్రికేయులు పాల్గొన్నారు.

## హైదరాబాదులో స్థలం ఉండి ఇల్లు లేని వారికి తొలి ప్రాధాన్యత

### - మంత్రి పొన్నం ప్రభాకర్




హైదరాబాద్, జనవరి 13 ( పెన్ గన్ న్యూస్ ) : హైదరాబాద్ లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక విషయంలో స్థలం ఉన్నవారికే తొలి ప్రాధాన్యమని మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. రాష్ట్రంలో ప్రతీ పేదవాడికీ ఇల్లు ఇవ్వాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూం ఇళ్లను వేగంగా పూర్తిచేసి అర్హులకు అందజేస్తామని చెప్పారు. ఈమేరకు ఆదివారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో అధికారులు, లోకల్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో మంత్రి సమీక్ష నిర్వహించారు.ఇందులో ప్రధానంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక, కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియపై చర్చించినట్లు సమాచారం. సమీక్ష అనంతరం మంత్రి మాట్లాడుతూ.. ఈ నెల 16 నుంచి 20 వరకు కొత్త రేషన్ కార్డుల దరఖాస్తులకు సంబంధించి క్షేత్ర స్థాయి పరిశీలన జరుగుతుందని చెప్పారు. ఈ నెల 21 నుంచి అర్హులైన వారి వివరాలను డేటా ఎంట్రీ చేసి, 26 నుంచి కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తామని వివరించారు. జిల్లాల నుంచి హైదరాబాద్ కు వలస వచ్చిన వారికి కూడా కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

## మాజీ ఎంపీ మందా జగన్నాథం ఇకలేరు



హైదరాబాద్, జనవరి 13 ( పెన్ గన్ న్యూస్ ) : నాగర్ కర్నూల్ మాజీ ఎంపీమందా జగన్నాథం అనారోగ్యంతో కన్నుమూశారు.గత కొన్ని రోజులుగా హైదరాబాద్ నిమ్స్ లో చికిత్స పొం దుతూ ఆదివారం సాతుదిశ్వాస విడిచారు. నాగర్ కర్నూల్ జిల్లా ఇటిక్యాలలో 1951 మే 22న జన్మించిన జగన్నాథం నాలుగు పర్యాయాలు ఎంపీగా గెలిచారు. 1996, 1999, 2004, 2009లో ఎంపీగా విజయం సాధించారు. 3 సార్లు తెదేపా, ఒకసారి కాంగ్రెస్ తరఫున గెలిచారు. ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధిగానూ సేవలందించారు. లోక్సభ ఎన్నికలకు ముందు బీఎస్పీలో చేరారు. కాగా మందా జగన్నాథం మృతిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు సీఎం సానుభూతిని తెలియజేశారు.. నాగర్ కర్నూల్ లోకసభ సభ్యునిగా, సామాజిక, తెలంగాణ ఉద్యమకారునిగా మందా జగన్నాథం పాత్ర తెలంగాణ రాష్ట్రంలో మరుపురానిదన్నారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పాటులో క్రియాశీల పాత్ర పోషించారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనియాడారు. జగన్నాథం మరణం తెలంగాణకు తీరని లోటు అని అన్నారు.

# బోసిపోయిన రోడ్లు



## సంక్రాంతికి ఊరెళ్లిన పట్నం

### - ప్రయాణికులతో కిటకిటలాడిన బస్టాండ్లు, రైల్వేస్టేషన్లు

### సోమవారం మరో 300కు పైగా బస్సుల ఏర్పాటు

హైదరాబాద్ సిటీబ్యూరో, జనవరి 13 ( పెన్ గన్ న్యూస్ ) : తెలుగు ప్రజలు యేటా సంబురంగా జరుపుకొనే సం క్రాంతి పండుగ నేపథ్యంలో భాగ్యన గరం ఖాళీ అయ్యింది. గ్రేటర్ పరిధిలో కోటికి పైగా జనాభా ఉండగా, దాదా 40-50 శాతం ప్రజలు పండక్కి సొంతూళ్లకు పయనమయ్యారు.దీంతో రోజూ వాహనాలతో కళకళలా డిన గ్రేటర్ రహదారులు మూడ్రోజు లుగా నగరం నుంచి పల్లెబాట పట్టడం తో హైదరాబాద్ బోసిపోయినట్టు కన్పించింది. హైదరాబాద్లోని ఎల్బీన గర్, దిల్సుఖ్నగర్, మలక్పేట, లక్డీక పూల్, అమీర్పేట, పంజాగుట్ట, కూకట్పల్లి రహదారుల్లో వాహనాల కదలికలు కని పించలేదు. ఆంధ్రప్రదేశ్లో కోడిపందెలను ఎంజాయ్ చేసేందుకు ఆంధ్రా వారితో పాటు తెలంగాణకు చెందిన ప్రజలు సైతం తరలివెళ్లారు. సంక్రాంతి పండుగకు ప్రజలు సొంతూళ్లకు వెళ్లడానికి టీజీ ఆర్టీసీ 6,432 బస్సులను ఏర్పాటు చేయగా, అందులో హైదరాబాద్ నగర ఆర్టీసీ జోన్ నుంచే 3 వేలకు పైగా బస్సులను ఆర్టీసీ ఏర్పాటు చేసింది. అందులో భాగంగా శుక్రవారం 406, శనివారం 1,400, ఆదివారం 450 బస్సులలో ప్రయాణికులు తరలివెళ్లారు. మూడురోజుల్లోనే 2 వేలకు పైగా ఆర్టీసీ బస్సులు హైదరాబాద్ సిటీ జోన్ నుంచి ఊర్లకు బయలుదేరి వెళ్లగా.. సోమవారం కూడా మరో 300లకు పైగా బస్సులను ఆర్టీసీ నడపనుంది. ఆర్టీసీ బస్సులు కాకుం డానే సికింద్రాబాద్, కాచిగూడ, నాంపల్లి, చర్లపల్లి ప్రాంతాల నుంచి రైళ్లల్లో లక్షలాది ప్రయాణికులు ఆయా ప్రాంతాలకు వెళ్లారు. ప్రైవేట్ ట్రావెల్స్, క్యాబ్లలో ప్రయాణికులు తమ ఊర్లకు పయనమయ్యారు. మియా పూర్, కూకట్ పల్లి, ఎస్సార్ నగర్, అమీర్ పేట, పంజాగుట్ట, లక్డీకపూల్, ఉప్పల్, ఎల్బీ నగర్, జేబీఎస్, ఎంజీబీఎస్ బస్టాండ్లు, ప్రధాన కూడళ్లలో ఆదివారం కూడా ప్రయా ణికులతో రద్దీ నెలకొంది.




# ఆదర్శ పాఠశాలలో నూతన ప్రవేశలకు దరఖాస్తు

**- ప్రిన్సిపాల్ తేనవతి**



ఝరాసంగం, జనవరి 13 ( పెన్ గన్ న్యూస్ ) : సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండల కేంద్రములో గల తెలంగాణ ఆదర్శ పాఠశాలలో 2025-26 విద్య సంవత్సరానికి 6వ తరగతిలో 100సీట్లు,7వ తరగతి నుండి 10వ తరగతులలో ఖాళీగా వున్న సీట్ల కు నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగింది అని పాఠశాల ప్రిన్సిపల్ తేనవతి ఒక ప్రకటనలో తెలపడం జసరిగింది.జనవరి 6వ తేది నుండి ఫిబ్రవరి 28వ తేది వరకు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.ఓసీ విద్యార్థులకు 200/రూపాయలు రుసుము,బీసీ,ఎస్సి,ఎస్టీ,పీహెచ్ మరియు ఈడబ్ల్యూఎస్ విద్యార్థులకు 125/రుయాలు.దరఖాస్తు చేసుకున్న వారికీ ఏప్రిల్ 13వ తేదీన పరీక్ష నిర్వహించడం జసరుగుతుంది.6వ తరగతి విద్యార్థులకు ఉదయం 10-00గంటల నుండి మధ్యాహ్నం 12-00 వరకు,7వ తరగతి నుండి 10వ తరగతి విద్యార్థులకు మధ్యాహ్నం 2-00గంటల నుండి 4-00గంటల వరకు ఉంటుంది అని తెలపడం జరిగింది.కావున మండల విద్యార్థులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# చెడిపోయిన బోరు మూడు నెలలుగా కష్టాలు పట్టించుకోని అధికారులు



కోహీర్, జనవరి 13 ( పెన్ గన్ న్యూస్ ) : కోహీర్ మండలం పైడిగుమ్మల గ్రామ డప్పు ఏరియా కాలనీ వద్ద ఉన్న బోరు మూడు నెలలుగా పనిచేయడం లేదు. బోర్‌వెల్ పనిచేయకపోవడంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. డప్పు ఏరియా కాలనీకి పరిశుభ్రమైన నీటిని సరఫరా చేసేందుకు బోర్వెల్ మరమ్మతులు చేసి పునరుద్ధరించాలని కాలనీవాసులు కోరుతున్నారు. మరమ్మత్తులపై అధికారులు దృష్టి పెట్టాలని కాలనీవాసులు కోరారు.గ్రామ అధికారుల పాలననలో అన్ని కష్టాలే ఎవరికీ చెప్పుకోవాలో తెలువడం లేదని గ్రామ ప్రజలు అంటున్నారు. వెంటనే అధికారులు స్పందించి బోరు ను వినియోగం లోకి తీసుకోరావాలి అని కోరుతున్నారు.

# సన్నాహక రథ యాత్రను విజయవంతం చేయండి



చేర్యాల, జనవరి 13 ( పెన్ గన్ న్యూస్ ) : సిద్దిపేట జిల్లా చేర్యాల మండల కేంద్రంలో ఎం ఆర్ పి ఎస్ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ...ఎస్సీ ఏబీసీడి వర్గీకరణను చేసుకునే అధికారం రాష్ట్రాలకు ఇస్తూ సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినప్పటికీ ఈ రాష్ట్ర ప్రభుత్వం వర్గీకరణ చేయకుండా కాలయాపన చేయడాన్ని నిరసిస్తూ మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో ఫిబ్రవరి7న హైదరాబాద్ కేంద్రంగా నిర్వహించబోయే వేల గొంతులు,లక్ష డప్పులు మహా ప్రదర్శనను విజయవంతం చేయడం కోసం ఉమ్మడి జిల్లా కళాకారుల సన్నాహక రథయాత్ర సోమవారం సాయంత్రం 6 గంటలకు చేర్యాల పట్టణానికి చేరుకుంటుందనీ,చేర్యాలలో డప్పులతో భారీ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందన్నారు.కావున చేర్యాల,పరిసర గ్రామాల మాదిగలు అధిక సంఖ్యలో హాజరై రథయాత్రకు స్వాగతం పలికి ఈ ర్యాలీని విజయవంతము చేయాలని కోరుతు పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో మల్లిగారి యాదయ్య, ఎం ఆర్ పి ఎస్ సిద్దిపేట జిల్లా ఇంచార్జ్,సనవాల ప్రసాద్ ఎమ్ ఆర్ పి ఎస్ డివిజన్ ఇంచార్జ్,ఎమ్ ఆర్ పి ఎస్ సీనియర్ నాయకులు భూమిగారి రాజేందర్,గద్దల మహేందర్,మల్లిగారి నర్సింహులు,ఎర్రోళ్ల శ్రీనివాస్,మల్లిగారి సంతోష్,భూమిగారి దామోదర్,ఎర్ర మైసగళ్ళ గణేష్,రామగళ్ల నాగరాజ్,భూమిగారి మధుకర్, ఎం ఆర్ పి ఎస్ టౌన్ అధ్యక్షులు జంగిటి బిక్షపతి,ఆరుట్ల వినిత్ ,కర్రోళ్ళ యాదగిరి,తదితరులు పాల్గొన్నారు.

# ఉర్దూ మీడియం ఉపాధ్యాయుల భర్తీకి కృషి చేస్తాం

**- ఎంపీ షెట్కర్, ఎమ్మెల్యే సంజీవరెడ్డి**



నారాయణఖేడ్, జనవరి 13 ( పెన్ గన్ న్యూస్ ) : ఉర్దూ మీడియం ఉపాధ్యాయుల భర్తకి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షేట్కర్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు. మండల పరిధిలోని జుజాల్ పూర్ గ్రామంలోని ఇదారా ఇమ్దాదుల్ ఉలుమ్ ట్రస్టు ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన అధ్యాత్మిక మహాసభలో జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్, ఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. హాఫేజే ఖురాన్ పూర్తి చేసుకున్న 21 మంది విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 2005లో ప్రారంభమైన జుజాల్ పూర్ మదర్సా 20 సంవత్సరాలు పూర్తి చేసుకొని సామరస్యంగా పిల్లలకు నాణ్యమైన విద్య, భోజనంతోపాటు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్న ట్రస్ట్ కు అభినందించారు. గుర్తింపు లేని ఇధారాలకు ప్రభుత్వం గుర్తింపునిచ్చి అన్ని సౌకర్యాలు కల్పించే విధంగా కృషి చేస్తామన్నారు. ఖాళీ ఉన్న ఉర్దూ మీడియం ఉపాధ్యాయుల పోస్టులు కూడా భర్తీ చేస్తామన్నారు. ఎంపీ నిధుల ద్వారా లైట్లు, ఎమ్మెల్యే నిధుల ద్వారా రోడ్డు ఏర్పాటు చేస్తామన్నారు. అనంతరం ట్రస్ట్ చైర్మన్ మౌలానా అబ్దుల్ ఖవి ఎంపీ, ఎమ్మెల్యేలను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ షెట్కార్, వైస్ చైర్మన్ దారం శంకర్, కౌన్సిలర్లు వివేకానంద, హనుమాండ్లు, జుజాల్ పూర్ మాజీ సర్పంచ్ జైపాల్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు తాహెర్, మాజీ ఎంపీటీసీలు ముంతాజ్, పండరీ రెడ్డి, నాయకులు రహీం, ట్రస్ట్ బాధ్యులు అబ్దుల్ నాయీమ్, ముఫ్తి అనస్, ఖాయుమ్, నజీర్, సయీద్ తదితరులు పాల్గొన్నారు.

# స్వామి వివేకానంద ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**- ఎమ్మెల్యే పట్లోల సంజీవరెడ్డి**



నారాయణఖేడ్, జనవరి 13 ( పెన్ గన్ న్యూస్ ) : ప్రతి ఒక్కరూ స్వామి వివేకానంద అడుగుజాడల్లో నడవాలని నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. స్వామి వివేకానంద జయంతి సందర్భంగా లయన్స్ క్లబ్ మరియు టిఫియుఎస్ తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం యువజన సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో శాసనసభ్యులు సంజీవరెడ్డి వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రపంచ దేశాల్లో భారత కీర్తిని చాటిన వివేకానందుడు అందరికీ ఆదర్శప్రాయాడన్నారు. బలహీనులతో సమాజ నిర్మాణం సాధ్యం కాదని అందరూ మానసిక శారీకా ఆరోగ్యవంతులై దేశ నిర్మాణంలో ముందు ఉండాలన్నారు. నేటి సమాజంలో యువత సామాజిక సేవలో ముందుండాలన్నారు. ఉపాధ్యాయులు కూడా విద్యార్థులలో దేశభక్తి సమాజం పట్ల బాధ్యతను నేర్పాలన్నారు. అందుకోసమే తామందరం 2006లో లైన్స్ క్లబ్ ను స్థాపించి అనేక సామాజిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నానన్నారు. ఈ సందర్భంగా తపస్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సన్మానించి 2005 సంవత్సరం నూతన డైరీ అందజేశారు. ఇటీవల రాష్ట్రస్థాయిలో గణితంలో నైపుణ ప్రదర్శించి ఉత్తమ బహుమతిని సాధించిన వినయ్ కుమార్ ని ఎమ్మెల్యే సన్మానించారు. ఈ కార్యక్రమంలో చంద్ర శేఖర్ ఆచార్య, రాజ్ కుమార్, జైపాల్ రెడ్డి,రమేష్ ,చంద్రకాంత్, డాక్టర్ రాజయ్య , జగదీష్ ,రతన్ సింగ్, సుదర్శన్,చంద్రశేఖర్, రామ కృష్ణ రెడ్డి, కిషన్, మచందర్, సతీష్, వివిధ యువ జన సంఘాల వాళ్ళు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు

**- పాల్గొన్న ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్**

నారాయణఖేడ్, జనవరి 13 ( పెన్ గన్ న్యూస్ ) : మున్సిపల్ పట్టణంలోని ఎంపీ షేట్కర్ నివాసంలో ఆదివారం ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా కాంగ్రెస్ కార్యకర్త మధ్య కెక్ కాట్ చేసిన జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమర్ షేట్కార్.ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ మహిళా సాధికారత పట్ల ప్రియాంక గాంధీ అచంచలమైన అంకితభావం మరియు మెరుగైన భారతదేశం కోసం మీ దృష్టి దేశవ్యాప్తంగా మిలియన్ల మందికి స్ఫూర్తినిస్తూదాని తెలిపారు ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు శంకరయ్య స్వామి, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ షేట్కార్, మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ షెట్, నారాయణాఖేడ్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాహిర్ అలీ, బీసీ సెల్ అధ్యక్షులు సాయిలు పటేల్, ఎస్సీ సెల్ అధ్యక్షులు సాయిలు, ఎస్టీ సెల్ అధ్యక్షులు నెహ్రు నాయక్, మున్సిపల్ కౌన్సిలర్ వివేకానంద మహేందర్, నర్సింలు, హన్మడ్లు, రాజేష్,నాగల్గిద్ద మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాణిక్ రావు



పటేల్,మనూర్ మండల్ అధ్యక్షులు సుభాష్ పటేల్,మాజీ ఎంపీటీసీ మారుతీ నాయక్, నారాయణ రెడ్డి,నాగల్గిద్దా మండల్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సంతోష్ పటేల్, విజయ్ స్వామి, జ్ఞానేశ్వర్, మూఢ శ్రీను, కొండల్ రెడ్డి,శేఖర్ షెట్,సంగప్ప, నారాయణ, సర్దార్ నాయక్,యూనుస్, పండరి పటేల్, సంతోష్, హోవప్ప, సంజయ్ రామ్,అనిల్ తదితరులుపాల్గొన్నారు.

# ప్రభుత్వాలు మారిన పేదల భూములు దోచుకునే పద్ధతి మారలేదు

సంగారెడ్డిజ,నవరి 13 ( పెన్ గన్ న్యూస్ ) : వెలిమెల గిరిజనుల భూముల అక్రమాలపై సమగ్ర విచారణ జరపాలని, గిరిజనుల భూ అక్రమాలకు పాటుపడిన రెవెన్యూ అధికారులను విధుల నుండి వెంటనే తొలగించాలని కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) కార్యకర్తల సమావేశం సంగారెడ్డిలోని సంఘం జిల్లా కార్యాలయంలో జరిగింది సందర్భంగా అతిమేల మాణిక్ మాట్లాడుతూ రాంచంద్రాపుర్ మండలం వెల్మెల తాండ గిరిజనుల భూములను బడా పారిశ్రామికవేత్తలకు కట్టబెట్టడం దారుణం అని అన్నారు గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 362 364 లో గల భూముల్లో గిరిజనులు 80 సంవత్సరాలుగా సాగు చేసుకుంటు బతుకుతున్నారు ప్రభుత్వాలకు అధికారులకు విన్నవించుకున్న వారి చుట్టు ప్రదక్షిణలు చేసిన పట్టాలు మాత్రం ఇవ్వలేదని అన్నారు 2024 డిసెంబర్ నెలలో బడాపర్ సమ్మెకు వేతులకు గిరిజనుల భూముల్ని కొత్తగా 12 సర్వే నెంబర్లను సృష్టించి వారికి రిజిస్ట్రేషన్లు చేసియడం దుర్మార్గమని అన్నారు కాకులను కొట్టి గద్దలకు వేయడం అంటే ఇదేనేమో అన్నారు పేద గిరిజనుల భూములు లాక్కొని బడా బాబులకు ఇవ్వడమేనా




ప్రజా పాలన ప్రభుత్వం... ప్రభుత్వాలు మారిన దళితులు గిరిజనులు బలహీన వర్గాల పేదల నుండి భూములు లాక్కోవడం మారలేదని అన్నారు బడా బాబులకు కట్టబెట్టిన భూముల రిజిస్ట్రేషన్ లను రద్దు చేయాలని, తిరిగి ఆ భూములను గిరిజనులకు ఇచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, గిరిజనులకు పట్టాలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో గిరిజనులకు అండగా పోరాటం నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి పి అశోక్ కెవిపిఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో మానసికోల్లాసంతో పాటు స్నేహ సంబంధాలు పెంపొందుతాయి

**- ఝరాసంగం ఎస్ ఐ నరేష్**





ఝరాసంగం, జనవరి 13 ( పెన్ గన్ న్యూస్ ) : క్రీడలతో మానసికోల్లాసంతో పాటు స్నేహ సంబంధాలు పెంపొందుతాయని ఝరాసంగం ఎస్ ఐ నరేష్ అన్నారు. ఆదివారం మండల కేంద్రం లోని ఝరాసంగం లో కమల్ పల్లి హనుమన్న పాటిల్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ తన కుమారలు ఇశ్వర్ పాటిల్, విజయ్ పాటిల్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమం కు ముఖ్య అతిథులుగా హాజరై క్రీడాకారులకు విన్నర్ రన్నర్ ప్రైజ్ లను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసముతో పాటు శారీర దారుఢ్యం పెరుగుతుందన్నారు. క్రికెట్ టోర్నమెంట్ ఆర్గనైజర్ లు సద్దాం, జావీద్, ఇసాం, కాజా మతిన్ , లను అభినందించారు. క్రికెట్ ఫైనల్ పోటీలో పట్లూరు తండా టీమ్ ఝరాసంగం టీమ్ ల మధ్య పోటీ హెూరా హెూరాగా సాగింది. ఫైనల్ గా ఝరాసంఘం టీం పై పట్లూరు టీం ఘన విజయం సాధించింది.. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వెంకటేశం, ఝరాసంగం సర్పంచ్ ఫోరమ్ మాజీ అధ్యక్షులు జగదీశ్వర్, పట్టణ అధ్యక్షుడు ఏజాజ్ బాబా యువ నాయకులు షేక్ సోయల్ మాజీ సర్పంచ్ లు కొల్లూర్ బసవరాజ్ పటేల్, ప్యాలవరం రాజ్ కుమార్ చిలమామిడి గోపికృష్ణ , ఈదులపల్లి బసవరాజ్ పాటిల్, భోజ నాయక్ తండా కిషన్ మాజీ ఉప సర్పంచ్ లు ఎం ఏ అమిద్ మాణిక్ యాదవ్, శివశంకర్ నాయకులు చి ఎచ్ నాగన్న తీన్మాన్ మల్లన్న టీం కన్వీనర్ బి.నర్సింలు పెన్ గన్ ఎడిటర్ రాయికోటి నర్సిములు నాయకులు గంగారాం నర్సిములు, ప్రవీణ్ పాటిల్, ఆర్గనైజర్ లు జావీద్ సద్దాం, ఈసామ్, మతిన్, ఖాజా, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# జహీరాబాద్ తాలూకా ముదిరాజ్ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

జహీరాబాద్, జనవరి 13 ( పెన్ గన్ న్యూస్ ) : జహీరాబాద్ తాలూకా ముదిరాజ్ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ముదిరాజు ముద్దుబిడ్డ మెదక్ ఎంపీ కంటెస్టెంట్ క్యాండెట్ నీలం మధు ముదిరాజ్, ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు తప్ప కుమార్, ముదిరాజ్, రాష్ట్ర నాయకులు సపందేవ్ ముదిరాజ్ చేతుల మీదుగా జహీరాబాద్ తాలూకా ముదిరాజ్ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో జహీరాబాద్ తాలూకా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పెద్దోడి శంకర్ ముదిరాజ్ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి షికారి గోపాల్ ముదిరాజ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బోల్గరి సంగప్ప ముదిరాజ్ శ్రీశైలం ముదిరాజ్ గోపాల్ ముదిరాజ్ ప్రభు ముదిరాజ్ ఝరాసంగం మండల్ అధ్యక్షులు కార్యదర్శులు కోహిర్ మండల అధ్యక్షులు కార్యదర్శులు మొగుడంపల్లి మండల్ అధ్యక్షులు కార్యదర్శులు జహీరాబాద్ పట్టణ అధ్యక్షులు రమేష్ జహీరాబాద్ పట్టణ జనరల్ సెక్రెటరీ ఏ. మహేష్ జహీరాబాద్ యూత్ అధ్యక్షులు శివ ముదిరాజ్ తాలూకా సహాయ కార్యదర్శి ఎం. నరేష్ ముదిరాజ్ శాంతినగర్ జోన్ కార్యదర్శులు జహీరాబాద్ పట్టణ కార్యదర్శులు అలాగే ముదిరాజ్ ముద్దుబిడ్డలు తదితరులు పాల్గొన్నారు.







# జన్ను థామస్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ విజేత ధర్మసాగర్

ఉమ్మడి వరంగల్ జిల్లా, జనవరి 13 ( పెన్ గన్ న్యూస్ ) : కాజీపేట మండలం ఫాతిమా నగర్ సెయింట్ గాబ్రియల్ పాఠశాల మైదానంలో జన్ను థామస్ డెమొక్రటిక్ టీచర్ ఫెడరేషన్ ఎలుకతుర్తి మాజీ ప్రెసిడెంట్ స్మారకార్థం రెండవ వర్ధంతి సందర్భంగా ఫాతిమానగర్ లో వారి కుమారులు జన్ను ఇవన్స్ జన్ను మార్టిన్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది. ఈ క్రికెట్ టోర్నమెంటులో భాగంగా ఫాతిమానగర్ ధర్మసాగర్ జట్లు ఫైనల్ లో తలపడగా ధర్మసాగర్ మండలం ధర్మసాగర్ గ్రామానికి చెందిన కెప్టెన్ పుట్ట ప్రశాంత్ జట్టు విజయం సాధించడం జరిగింది. ఫైనల్ తుది మ్యాచ్ లో ధర్మసాగర్ జట్టుకు చెందిన తరుణ్ 50 పరుగులు తీసి బొడ్డు ప్రభుదేవ్ నాలుగు వికెట్లు తీసి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించారు. ఈ కార్యక్రమంలో పుట్ట సుధాకర్ లోడీ సంస్థ పొన్నం శ్రీనివాస్ ఏం డి ఎస్ డెంటల్ భద్రకాళి హాస్పిటల్ హెూటల్ గ్రాండ్ గాయత్రి ధర్మసాగర్ క్రికెట్ టీం సభ్యులు బొడ్డు ప్రభుదేవ్ గబ్బెట అగస్టీన్ తరుణ్ మనోజ్ అనిల్ కొట్టే అవినాష్ యాదగిరి చైతన్య కుమార్ పుట్ట ప్రదీప్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.





# తపస్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి



సంగారెడ్డి, జనవరి 13 ( పెన్ గన్ న్యూస్ ) : స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని తపస్ సంగారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో సంగారెడ్డిలో వివేకానంద జయంతి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మరెల్లి అడివప్ప, జిల్లా సెక్రెటరీ దత్తాత్రి, జిల్లా నాయకులు సుధాకర్, సదాశివపేట తపస్ మండల శాఖ అధ్యక్షులు రాములు, మునిపల్లి మండల శాఖ అధ్యక్షులు రమేష్ నాయక్, కంది మండల శాఖ అధ్యక్షులు సుధాకర్ ఏబీవీపీ జిల్లా ప్రముఖ మాధవరెడ్డి ఆంజనేయులు రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# అన్ని దానాలలో కన్నా రక్తదానం చాలా గొప్పది



నారాయణఖేడ్, జనవరి 13 ( పెన్ గన్ న్యూస్ ) : అన్ని దానముల కన్నా రక్తదానం గొప్పదని, రక్తదానం చేయడం వల్ల నిండు ప్రాణాలు కాపాడవచ్చు అని బ్లడ్ డోనర్స్ వ్యవస్థాపకులు ముజాహిద్ ఓం ప్రకాష్ అన్నారు. ఆదివారం పట్టణంలోని పల్లవి మోడల్ స్కూల్ లో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. 45 మంది యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ యువతకు స్ఫూర్తి ప్రదాత, మార్గ దర్శకుడు, భారత దేశ ఖ్యాతిని, సంస్కృతి సాంప్రదాయాల విలువలను ప్రపంచంచానికి చాటిచెప్పిన మహనీయుడు ఆదర్శవంతుడు స్వామి వివేకానంద అని అన్నారు. రక్తదానం చేసిన యువకులందరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి మునీర్, బ్లడ్ డోనర్స్ సభ్యులుసంతోష్ రావు, బంగారాజు, దశరథ్ కురుమ, పుండరికం, వైద్య సిబ్బంది, డాక్టర్ అరుణశ్రీ, విజయ్, సత్యనారాయణ, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రిని కలిసి కృతజ్ఞతలు తెలిపిన వీరభద్రశ్వర ఆలయ నూతన పాలక మండలి సభ్యులు



రాయికోడ్, జనవరి 13 ( పెన్ గన్ న్యూస్ ) : సంగారెడ్డి జిల్లా ఆందోల్ నియోజకవర్గం రాయికోడ్ మండల కేంద్రం లోని శ్రీ భద్రకాళి సమేత వీరభద్రేశ్వర ఆలయ నూతన పాలక మండలి జీవో విడుదల చేసిన సందర్భంగా గౌరవ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు దామోదర రాజనర్సింహ కి హైదరాబాద్ లోని మినిస్టర్స్ క్వార్టర్స్ లో కలిసి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో సతీష్ కులకర్ణి భీమన్న, రాయికోడ్ మండల తాజా మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రభాకర్, రాయికోడ్ తాజా మాజీ సర్పంచ్ కేదార్ నాథ్ పటేల్, నాయకులు శివకుమార్ డాక్టర్ వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనము




అందోల్, జనవరి 13 ( పెన్ గన్ న్యూస్ ) : విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషిచేయాలని ఎస్ఎస్,సి 2002-2003 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో అందోలు పూర్వ ఉపాధ్యాయులు పేర్కొన్నారు. పిల్లల్ని చక్కటి మార్గంలో విద్యావంతులను చేయాలని పిలుపునిచ్చారు. పిల్లలకు ముఖ్యంగా మొబైల్స్ ను దూరంగా ఉంచి ఇప్పటి నుండే పద్ధతులను అలవర్చాలని తెలిపారు. సంగారెడ్డి జిల్లా అందోల్ మండలం సంగుపేట లక్ష్మీ దేవి ఫంక్షన్ హాలులో 2002 - 2003 టెన్త్ బ్యాచ్ పూర్వ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన పూర్వ విద్యార్థులు తమ తమ పూర్వ ఆత్మీయత అనుభవాలు హ్యాపీ డేస్ ను విద్యార్థులుగా ఉన్నప్పటి జ్ఞాపకాలను ఉపాధ్యాయుల ఎదుట నెమరు వేసుకొని గుర్తుచేసుకుని తరించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ హెడ్ మాస్టర్ చంద్ర శేఖర్ రిటైర్డ్ ఉపాధ్యాయులు పాపయ్య మచెందర్ లక్మన్ హరికృష్ణ సూర్య ప్రకాష్ ఆర్గనైజర్స్ రవీందర్ శ్రీనివాస్ కృష్ణ సందీప్ నాగార్జున సందీప్ సత్యనారాయణ ఎస్ ఎస్ సీ 2002-2003 బ్యాచ్ పూర్వ బాలికలు బాలురు వంద మంది వరకు పాల్గొన్నారు.

**అందోల్ స్కూల్ లో సరస్వతి విగ్రహ ఏర్పాటుకు కృషి..**

అందోల్ జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో సరస్వతి విగ్రహ ప్రతిష్ఠాపనకు విద్యార్థులంతా ఉపాధ్యాయుల సమక్షంలో తొలి తీర్మానం చేశారు. దీనికి ఆరు నెలల్లో అందోలు స్కూల్ లో సరస్వతి విగ్రహ ఏర్పాటుకు చేస్తామని తెలిపారు.

# దువ్వ నవీన్ వరంగల్ జిల్లా బీజేపీ కౌన్సిల్ సభ్యుడిగా నియమితులయ్యారు



ఉమ్మడి వరంగల్ జిల్లా, జనవరి 13 ( పెన్ గన్ న్యూస్ ) : నాంపల్లి బీజేపీ రాష్ట్ర కార్యాలయం నుండి విడుదలైన ప్రకటన ప్రకారం, వరంగల్ జిల్లా బీజేపీ కౌన్సిల్ సభ్యుడిగా దువ్వ నవీన్ నియమితులయ్యారు. రాష్ట్ర ఎన్నికల అధికారి యెండల లక్ష్మీనారాయణ సిఫార్సు మేరకు ఈ నియామకం జరిగింది. ఈ సందర్భంగా దువ్వ నవీన్ మాట్లాడుతూ, “పార్టీలో కష్టపడ్డ వారికి ఎప్పటికైనా ఫలితం లభిస్తుంది. నాపై నమ్మకంతో ఈ బాధ్యత అప్పగించినందుకు రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు. బీజేపీ బలోపేతానికి నా వంతు కృషి చేస్తాను. ప్రతి కార్యకర్తకు అండగా ఉంటాను,” అని అన్నారు. ఈ నియామకానికి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ, మాజీ ఎమ్మెల్యే ధర్మారావు, వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవి, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్, మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్, మరియు రాష్ట్ర నాయకులు అభినందనలు తెలిపారు. దువ్వ నవీన్ ఈ సందర్భంగా వర్ధన్నపేట నియోజకవర్గం కార్యకర్తలు, బూత్ అధ్యక్షులు, మరియు పార్టీ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. “సహకరించిన ప్రతి ఒక్కరికి నేను రుణపడి ఉంటాను. పార్టీ బలోపేతానికి అందరి మద్దతుతో ముందుకు సాగుతాను,” అని ఆయన పేర్కొన్నారు. పార్టీ కార్యకర్తలంతా దువ్వ నవీన్ నియామకంపై హర్షం వ్యక్తం చేస్తూ, పార్టీ అభివృద్ధికి ఆయన నేతృత్వంలో మరింత ఉత్సాహంగా పనిచేయడానికి సిద్ధమయ్యారు.

# ప్రజల పై మల్లన్న స్వామి ఆశీస్సులు ఉండాలి

**- నీలం మధు ముదిరాజ్**



పటాన్ చేరు, జనవరి 13 ( పెన్ గన్ న్యూస్ ) : మల్లన్న స్వామి ఆశీస్సులు ప్రజలపై ఉండి తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. ఆదివారం పటాన్చెరు మండలం రుద్రారం గ్రామంలో జరుగుతున్న మల్లన్న స్వామి జాతర మహోత్సవంలో ఆయన పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా నిర్వాహకులు ఆయనకు ఘన స్వాగతం పలికి సత్కరించారు. అనంతరం నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతు జాతరలు ఉత్సవాలు తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబిస్తాయని తెలిపారు, గ్రామాల్లో జరిగే ఉత్సవాలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనడంతో పాటు ప్రజలంతా ఐక్యమత్యంగా కలిసి ఉంటారన్నారు. ఆ మల్లన్న స్వామి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కుర్మ వెంకన్న, మాజీ ఉప సర్పంచ్ యాదయ్య,వి నారాయణ రెడ్డి, ముత్తంగి అశోక్, బంటు రాములు,ప్రభు, గణేష్, ప్రశాంత్,మహేష్,సతీష్,చంటి, నాగరాజు, కురుమ సంఘం సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# నేటి యువతకు... వివేకానందుడు స్ఫూర్తి

**- వివేకానందుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన మాదిరి ప్రిథ్వీ రాజ్**



పటాన్‌చేరు, జనవరి 13 ( పెన్ గన్ న్యూస్ ) : స్వామి వివేకానంద నేటి తరానికి స్ఫూర్తి అని, ఆయనను ఆదర్శంగా తీసుకొని యువత ముందడుగు వేయాలని ఎం డి ఆర్ ఫౌండేషన్ కో- ఫౌండర్, బీఆర్ ఎస్ యువ నాయకుడు మాదిరి ప్రిథ్వీ రాజ్ అన్నారు. వివేకానంద జయంతిని పురస్కరించుకొని ఎం.డీ.ఆర్ ఫౌండేషన్ కార్యాలయంలో స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాదిరి ప్రిథ్వీ రాజ్ మాట్లాడుతూ, మన దేశ సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని ఆయన ప్రపంచానికి చాటి చెప్పారన్నారు. ఆయన స్ఫూర్తిగా దేశ నిర్మాణంలో యువత కీలక పాత్ర పోషించాలన్నారు.

# పలు ప్రభుత్వ కార్యాలయంలో చోరీ







న్యాల్కల్, జనవరి 13 ( పెన్ గన్ న్యూస్ ) : న్యాల్కల్ మండలం లోని పలు ప్రభుత్వం కార్యాలయంలో ఒకే రోజు నాలుగు చోట్ల దొంగలు చోరీకి చొరపడ్డారు. పోలీసుల వివరాలు ప్రకారం మండలం లోని తహసీల్దార్, ఎంపిడిఓ ఐకేపీ కార్యాలయాలతో పాటు పక్కనే ఉన్న మధ్యం దుకాణం లో దుండగులు దొంగతనాలకు పాల్పడినట్లు చెప్పారు. మద్యం దుకాణం లో ముసుగు ధరించి రూ 20 వేలు దొంగిలించ్చినట్లు సిసి పు టేజీ ఆధారంగా తెలుస్తోంది అన్నారు. ఘటనపై హద్నూర్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

# విద్య, వైద్య రంగాలలో వెనుకబడిన పటాన్చేరు



రామచంద్రపురం, జనవరి 13 ( పెన్ గన్ న్యూస్ ) : విద్యా వైద్య రంగంలో పటాన్చెరు వెనుకబడిన ప్రాంతంగా ఉందని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు రాజయ్య విమర్శించారు. సిపిఎం రాష్ట్ర నాలుగో మహాసభల సందర్భంగా ఆదివారం భారతి నగర్ లో ఇంటింట సిపిఎం నినాదంతో విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాజయ్య మాట్లాడుతూ పటాన్చెరు ప్రాంతంలో సమస్యలు తీవ్రంగా ఉన్నాయని, సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వలు ఏమాత్రం కృషి చేయడం లేదని అన్నారు. పేరు గొప్ప ఊరు దిబ్బలాగా సమస్యల నిలయంగా ఉందన్నారు. అభివృద్ధి లోచాలా వెనుకబడి ఉందని ఆయన దుయ్యబట్టారు. లక్షల మంది విద్యార్థులు ఈ ప్రాంతంలో ఉన్నప్పటికీ విద్యా సౌకర్యాలు సరిగా లేవని ఆయన అన్నారు, ప్రభుత్వ ఇంజనీరింగ్ కాలేజీ తక్షణమే ప్రాంతం కావాలని, మెడికల్ కాలేజీ కావాలని, అలాగే పటాన్చెరులో బాలికలకు ప్రభుత్వ ఐటిఐ కావాలని, పాలిటెక్నిక్ కళాశాలలు కావాలని ఆయన డిమాండ్ చేశారు. హైదరాబాద్ పక్కన ఉన్న పటాన్చెరు ప్రాంతంలో విద్యారంగంలో ఎందుకు వెనుకబడి ఉందని, పాలకుల చూపు ఎందుకు లేదని ప్రశ్నించారు. తక్షణమే పై విద్యాసంస్థలు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు, అలాగే వైద్యరంగంలో కూడా తీవ్రమని అన్యాయం జరుగుతుందని సరైన ఆసుపత్రిలు లేవని ఆయన అన్నారు, రామచంద్రపురం లోని ఈ ఎస్ ఐ హాస్పిటల్ ను కార్పొరేట్ హాస్పిటల్ గా మార్చాలని ఆయన డిమాండ్ చేశారు, పటాన్చెరు, ఇస్నాపూర్, బొల్లారం, బొంతపల్లిలో ఈఎస్ఐ హాస్పిటల్ తక్షణమే ఏర్పాటు చేయాలనన్నారు. కార్మికులందరికీ %వంఙ% సౌకర్యం కల్పించాలని ఆయన అన్నారు, అలాగే ప్రభుత హాస్పిటల్ కూడా మండలానికి ఒకటి వెంటనే నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు, విద్య వైద్య రంగంలో లేకపోతే అభివృద్ధి జరగదని ఆయన అన్నారు, అలాగే ఈ ప్రాంతంలో త్రాగునీటి సమస్య తీవ్రంగా ఉందని ఆయన అన్నారు. తెల్లాపూర్ , అమీన్పూర్, బీరంగూడ కొన్ని గ్రామాలలో తీవ్రంగా ఉందని అన్నారు, పటాన్చెరు మండలంలోని ఇస్నాపూర్, బొల్లారం, బొంతపల్లి, కాజిపల్లి గడ్డపోతారం కాలుష్య సమస్య తీవ్రంగా ఉందని, పరిశ్రమలు కాలుష్యాన్ని వేద జల్లుతున్నాయని వారిపై చర్యలు తీసుకోవాలని అన్నారు, రైల్వే విషయం అన్యాయం జరిగిందని ఆయన అన్నారు, పటాన్చెరు వరకు రైల్వే లైన్ ఏసి ఎత్తివేయడం మంచిది కాదన అన్నారు, తక్షణమే రైల్వే లైను పటాన్చెరుకు పునరుద్ధరించాలని అలాగే మెట్రోను సంగారెడ్డి వరకు పొడిగించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసు, ఏడుకొండలు, సోమయ్య, శంకరు, యేసు రత్నం తదితరులు పాల్గొన్నారు.







Printed,Published and owned by Thallamalla Yadagiri,Printed at Jyothi Printers,Flat No.5-8-339,Shams nagar,B.T.S Dist - Nalgonda,Pin-508001, Telangana, Phone No: 8848667610,9701678784 Mail id : pengannews@gmail.com,RNI Regn No TELTEL /2015/61272